## ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



దేవరకద్రలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో సోమవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే స్థానిక మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బహిరంగా కోసం సభాస్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ మరియు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ రంగంలో జపాన్ వెళ్తున్న జిల్లా విద్యార్థిని



ఢిల్లీలో భావన ప్రదర్శనను పరిశీలిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

పాలమూరు, నవంబర్ 3 : మహబూబ్‌నగర్ జిల్లా మహాత్మా జ్యోతిరావుపూలే విద్యాలయం హన్వాడకు చెందిన తాటి భావన విద్యార్థిని ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్స్ పోటీల్లో భాగంగా జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి అటు నుంచి జాతీయ స్థాయికి ఎన్నికవుతూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి శుక్రవారం జపాన్ దేశానికి వెళ్తున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. గత నెలలో జాతీయ స్థాయిలో ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రదర్శనలో విద్యార్థిని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, కేంద్ర మంత్రులు సందర్శించి అభినందించారు.

## ఎన్నికల నియమాలను పాటించాలి

- నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్

దేవరకద్ర, నవంబర్ 3 : ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనలను పాటించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్ సూచించారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నిక నామినేషన్‌కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఈనెల 10 వరకు ఎన్నికలో పోటీ చేయు అభ్యర్థులు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు రమణారెడ్డి, మహేశ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి రవీంద్రనాథ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దేవరకద్ర తాసీల్దార్ బ్రహ్మం గౌడ్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలో తనిఖీలు



భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కొత్తకోట, నవంబర్ 3 : మండలంలోని కనిమెట్టులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీలకురాలు సమగ్ర శిక్షణ అదనపు డైరెక్టర్ వెంకట నర్సమ్మ శుక్రవారం పరిశీలించారు. ఆ పాఠశాలలో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు సూచనలను చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే పాలెం, కొత్తకోట బాలికల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో అధికారి యుగంధర్, ఎంఈవో కృష్ణయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైతం

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల



అడ్డాకులలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఆల మంజుల

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 3 : కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలను నమ్మి ఓటు వేస్తే ఆగమైతమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శుక్రవారం రాత్రి అడ్డాకులలో ఇంటింటికీ తిరిగి ఆమె స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రాధిక, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే జీవితాల్లో వెలుగులు

మూసాపేట, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ పాలనతోనే పేద ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు వచ్చినట్లు మాజీ రైతుబంధు మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వేములలో శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు, ప్రజా సుక్షేమ కోసం సీఎం కేసీఆర్‌ను అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, బుగ్గన్న, కృష్ణయ్య, వెంకటయ్య, లడ్డు, మాధవులు, శ్రీనివాస్‌గౌడ్, కోడి బుర్రన్న పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 3 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం కేసీఆర్ సహకరంతో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పట్టణంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శివనంద్, నాయకులు చంటి, రాము, బాలరాజు, అంజి, ఆశన్న, బద్రీ పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ సభకు తరలిరావాలి

నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జామేమసీద్ వద్ద ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడంలో దేశంలో ఏరాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు పట్టణంలోని ముస్లింలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ జక్కి, సయ్యద్ షరీఫ్, మజరోద్దీన్, ఖాజా, ఖదీర్ పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

భూత్పూర్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని మండల పరిషత్ అధ్యక్షుడు కదిరె శేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని వెల్కిచర్లలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలోని 4, 5వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యంగా వ్యాపార సంస్థల వద్ద, ప్రయాణికుల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. అమిస్తాపూర్‌లో ముడా డైరెక్టర్ సాయిలు, కోఆప్షన్ సభ్యుడు అజీజ్, కొత్తమొల్గరలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, గడ్డం రాములు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 3 : ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా బీఆర్‌ఎస్ పార్టీదే విజయమని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటుపెద్దమునగల్‌చేడ్, అడ్డాకుల, కందూరు, పోన్నకల్, శాఖా పూర్ తదితర గ్రామాల్లో ఇంటింటికీ పార్టీ శ్రేణులు వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ వాటితో కలిగే లాభాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



మూసాపేట : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దేవరకద్రలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం అజ్జకొల్లు, తిర్మలాయపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటువేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



అడ్డాకులలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూత్పూర్ : వెల్కిచర్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



మదనాపురం : అజ్జకొల్లులో ..

## అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 3 : సీఎం కేసీఆర్ సభకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని పొన్నకల్, రాచాల, సుంకరామయ్యపల్లి, శాఖాపూర్, కందూరు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల జన సమీకరణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సభ విజయవంతం చేయడానికి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జయన్నగౌడ్, ఎంపీటీసీ సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, ఆలయ చైర్మన్ రమేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిరావాలి

కొత్తకోట, నవంబర్ 3 : ఈనెల 6వ తేదీన దేవరకద్ర నియోజక వర్గంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలిరావాలని పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, నాగన్నసాగర్, ఖాజమైనొద్దీన్, మీసెక్, వహీద్, బాలకృష్ణారెడ్డి, పెంటన్న, పెంటన్నయాదవ్, తిమ్మన్న, అరవింద్, సంజీవ్ పాల్గొన్నారు.